


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 28 జనవరి 2026 పేజీలు 06

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


### కౌంటింగ్ కేంద్రంలో పూర్తి స్థాయి

## ఏర్పాట్లు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, నామినేషన్, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాలను లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, నామినేషన్, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను ఎన్నికల నిబంధనలకు లోబడి పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో చేపట్టిన పోస్ట్ మార్టం కేంద్రం నిర్మాణ పనులను తెలంగాణ వైద్య విధాన పరిషత్ అధికారి కోటేశ్వర్ తో కలిసి పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని వార్డులు,ల్యాబ్, ఓ. పి., రిజిస్టర్లు, పారిశుద్ధ్య పనుల నిర్వహణ ను పరిశీలించారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణ పక్క బందీగా చేపట్టాలని తెలిపారు. ఆసుపత్రిలోని రోగులతో



మాట్లాడుతూ వారికి అందిస్తున్న సౌకర్యాలు, ఆహారం, వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో

## నాణ్యమైన బోధన అందించాలి

**- జిల్లా కలెక్టర్ కె. హరిత**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన బోధనతో పాటు మేను ప్రకారం రుచికరమైన ఆహారాన్ని




అందించాలని కలెక్టర్ కే . హరిత అన్నారు మంగళవారం ఆసిఫాబాద్ మండలంలోని పాడిబండ గ్రామములో గల గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హరిత గురువారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, బోధనా విధానం, విద్యార్థుల అభ్యాస స్థాయిని సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులను పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అవగాహన, సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో, ఆసక్తి కలిగించే విధంగా బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి అభ్యాసంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అదనపు శిక్షణ అందించాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కలెక్టర్ పరిశీలించారు. వంటశాల, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి, విద్యార్థులకు రుచికరమైన, పోషక విలువలు గల ఆహారం అందించాలని . కాలం చెల్లిన వస్తువులు ఎట్టి పరిస్థితుల్లో వినియోగించరాదని ఆదేశించారు. భోజన నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనం లో వండిన రాగి జావాను తాగి రుచి చూశారు. విద్యార్థుల హాజరు శాతం వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తరచుగా పాఠశాలకు రాని విద్యార్థులను గుర్తించి, వారి తల్లిదండ్రులతో చర్చించి పిల్లలను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపేలా అవగాహన కల్పించాలని అన్నారు. డ్రాప్అవుట్ సమస్యను నివారించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలన్నారు. ప్రభుత్వం, విద్యార్థుల కోసం అనేక మౌలిక వసతుల కల్పన పాఠ్యపుస్తకాలు ఏకారుప దుస్తులు అందిస్తుందని పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు

## సిద్ధంగా ఉండాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో పారదర్శకమైన మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డి. జి. పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత



వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంపు ఆవరణలో ఎట్ హోమ్ కార్యక్రమం

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**




77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆధ్వర్యంలో ఎట్ హోమ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యేలు పాయల శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి**

**- అధికారులకు ఆదేశాలు**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



**నిర్మల్ ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు ( మిగితా...2లో )

గిరిజనుల జీవనశైలి, సాంస్కృతిక సంప్రదాయాలను

# ప్రపంచానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి మైకేల్ యార్క్

## - జిల్లా కలెక్టర్ కె. హరిత

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

గిరిజనుల జీవనశైలి, సాంస్కృతిక సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి మైకేల్ యార్క్ అని కలెక్టర్ కె. హరిత అన్నారు తిర్యాణి మండలంలోని గిన్నెదారి గ్రామంలో మైకెల్ యార్క్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ గ్రామోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హరిత ,జిల్లా గిరిజన సంక్షేమ





శాఖ అధికారి రమాదేవి, భద్రాచలం మాజీ ఎంపీ చందా లింగయ్య దొర, ఆదివాసి సంఘాల నాయకులు, జిల్లా సార్ మేడి సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైకేల్ యార్క్ చిత్రపటానికి ఆదివాసి సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. అనంతరం మైకేల్ యార్క్ జ్ఞాపకార్థంగా నిర్మించిన లైబ్రరీ భవనం, స్టడీ సర్కిల్ రూమును కలెక్టర్ కె. హరిత ప్రారంభించారు. లైబ్రరీలో అందుబాటులో ఉన్న మైకేల్ యార్క్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమలో కలెక్టర్ గోండి భాషలో ఆదివాసీలను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గిరిజనుల జీవనశైలి, ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలపై లోతైన అధ్యయనం చేసి, భారత ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించిన గొప్ప పర్యావరణవేత్త మైకేల్ యార్క్ అని అన్నారు. గిన్నెదారి కేంద్రంగా పరిసర ప్రాంతాల్లో గిరిజనులతో మమేకమై, వారి ఆహార అలవాట్లు, జీవన విధానం, సంస్కృతి సంప్రదాయాలపై విస్తృత పరిశోధనలు నిర్వహించి, గిరిజనుల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహనీయుడిగా మైకేల్ యార్క్‌ను కలెక్టర్ కొనియాడారు. ఆయన సేవలు నేటికీ ఆదివాసి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. మైకేల్ యార్క్ ఆశయాలు, స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పని చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. హరితను ఆదివాసి మహిళలు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గిన్నెదారి గ్రామ సర్పంచ్ వేడుమా నరేష్, ఆదివాసి నాయకులు సీడం అర్జున్, జిల్లా సార్ మేడి కుర్చింగా మోతీరాం గిన్నెదారి సార్‌మేడి మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మడావి గుణవంతరావు నాయకులు నరసింగరావు, గిన్నెదారి ఎక్స్ ఎంపీపీ మార్చాకొలా శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్,ఆదివాసి నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి
## - అధికారులకు ఆదేశాలు
## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అన్ని కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సరిపడా సిబ్బంది, బ్యాలెట్ పేపర్లు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు, పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో శంకర్, డీఈవో భోజన్న, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

**బేల, జనవరి 27, సూర్య మేజర్ :**

గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు మండలంలోని సర్పంచులందరు కృషి చేయాలనీ మండల ప్రత్యేక అధికారి ఎస్సి కార్పొరేషన్ ఈడి మనోహర్ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ లను మండల అధికారులతో కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రఘునాథ్ రావ్, ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీఓ మహేష్, వివిధ గ్రామాల



సర్పంచులు, ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**పెంచికల్ పేట్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ 2025 క్రీడా పోటీలను మండలంలోనీ జడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణలో మంగళవారం ఎంపీడీఓ అల్బర్ట్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ యువతను క్రీడల్లో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించేలా ప్రోత్సహించడం, వారిలో దాగి ఉన్న ప్రతిభలను వెలికితీసేలా చేయడం ఈ క్రీడల ప్రధాన లక్ష్యమని ఎంపీడీఓ తెలిపారు.గ్రామ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని వారు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా నైపుణ్యాలకు మంచి అవకాశం కల్పిస్తున్నాయని కూడా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమేష్ బాబు, మండల పంచాయతీ అధికారి మహేందర్, ఎల్లూరు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయకులు గోపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల, సర్పంచ్‌లు భక్తు రాంచందర్, రవీందర్, పిఈటీ లు నాగరాణి, రవీందర్, అబ్దుల్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, యువకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు

# ఎంపికైన బెల్లంపల్లి సిఓఈ విద్యార్థి

**బెల్లంపల్లి, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సెలెన్సీ బెల్లంపల్లిలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ బైపిసి చదువుతున్న కందుల శ్రీ హర్ష అండర్ 19 ఎస్జీఎఫ్ఐ జాతీయస్థాయి పోటీలకు ఎంపికవటం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ విద్యార్థికి అభినందన శుభాకాంక్షలు



తెలిపారు. ఈనెల 9, 10, 11, తేదీలలో టిజిఆర్ఎస్ బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జట్టు నుంచి ఉత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు, అండర్ 19 ఉమ్మడి అదిలాబాద్ కార్యదర్శి బి.బాబురావు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలు మహారాష్ట్ర లోని నాగపూర్ లో ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి రెండు వరకు జరుగుతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో రాణించలని క్రీడలతో మంచి భవిష్యత్తు మరియు క్రమశిక్షణతో మెలుగుతారని గెలుపోవటములను సమానంగా తీసుకోవాలని తెలియజేశారు. మంచిర్యాల డిఐఈఓ అంజయ్య, డిసిఓ రమా కళ్యాణి విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. ఈ వైస్ ప్రిన్సిపాల్ తన్నీరు గోపి, దశరథం కమలాకర్, తిరుపతి, లక్ష్మణ్, హెల్త్ సూపర్వైజర్ శ్రీలత, హారిక శశి కుమార్ విద్యార్థికి అభినందనలు తెలుపుతూ ఆల్ ది బెస్ట్ పలికారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్, ముచ్చ కుర్తి రాజశేఖర్ విద్యార్థికి పుష్పగుచ్ఛమించి అభినందించారు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు.

# ఇద్దరు స్మగ్లర్లు అరెస్ట్

**జన్నారం, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం అటవీ డివిజన్ తాళ్లపేట రేంజ్ తపాలాపూర్ బీట్ లో విలువైన టేకు చెట్లను నరికి అక్రమ రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్న ఇదే గ్రామానికి చెందిన ఐతే నాగరాజు, దుర్గం శ్రీనివాస్ లను సోమవారం సాయంత్రం అరెస్టు చేసి లక్సెట్టిపేట కోర్టులో హాజరు పరచడం జరిగిందని తాళ్లపేట రేంజ్ ఆఫీసర్ సుష్మారావు తెలిపారు. ఈ ఇద్దరు స్మగ్లర్ లను కోర్టు లో హాజరు పరచగా న్యాయమూర్తి 14 రోజులు రివార్డును విధించడం జరిగిందని ఆమె తెలిపారు.

# ఉపాధి హామీ పనులపై దృష్టి పెట్టాలి

## - ఎంపీడీవో ముహమ్మద్ రయీస్ ఉల్లా

**సిరికొండ, జనవరి,27, సూర్య మేజర్ న్యూస్**

గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులు పారదర్శకంగా, లక్ష్యానికి అనుగుణంగా సాగాలని ఎంపీడీవో ముహమ్మద్ రయీస్ ఉల్లా సూచించారు.



సిరికొండ మండలం కన్నాపూర్ గ్రామంలో మంగళవారం ఆయన నిర్వహించిన పరిశీలన సందర్భంగా కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్‌రావు, గ్రామ సర్పంచ్ సిడం బాలాదేవి, చంద్రకాంత్, మాజీ సర్పంచ్ కుమురి రఘురాం, ఉపసర్పంచ్ దస్రు తదితరులు పాల్గొన్నారు.

# నోటి ఆరోగ్యమే సంపూర్ణ ఆరోగ్యం

**నస్పూర్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

నోటి ఆరోగ్యమే సంపూర్ణ ఆరోగ్యానికి రక్ష అని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంతాలు పరీక్ష చేయించుకోవాలని డాక్టర్ శివకృష్ణ శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ మంచిర్యాల అన్నారు. మంగళవారం నస్పూర్ మండలంలోని సెయింట్ మేరీస్ హైస్కూల్లో ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించినారు. ఈ శిబిరంలో సుమారు 292 మంది విద్యార్థుల కు, దంత పరీక్షలు నిర్వహించినారు. శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్స్ మాట్లాడుతూ, దంత సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం బ్రష్ చేయాలని అన్నారు. శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ మంచిర్యాలలో సింగరేణి హెల్త్ కార్డ్స్ కుడా వర్తిస్తుందని, కావున సింగరేణి కార్మికులు కూడా ఉచితంగా దంత పరీక్షలు చేసుకోవచ్చని అన్నారు. అనంతరం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, టూత్ పేస్టులు, మౌత్ వాష్ లు, మందులు ఉచితంగా ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డాక్టర్ సునీల్, డాక్టర్ శివకృష్ణ డాక్టర్ శివాని, శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల కొరకు ప్రత్యేక ప్రేరణ- అవగాహన తరగతులు

## - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య

**మంచిర్యాల, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని షెడ్యూల్డ్ కులముల సంక్షేమ వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులముల వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులకు మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని షెడ్యూల్డ్ కులముల సంక్షేమ వసతి గృహాలలో చదువుచున్న 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణ-అవగాహన తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఇష్టంతో చదివి, పట్టుదలతో సాధించి ఉన్నత స్థానాలలో నిలవాలని, తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రేరణ-అవగాహన తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, విషయ నిపుణులైన ఉపాధ్యాయులు ఇచ్చే మెలకువలను పాటించి, అన్ని సబ్జెక్టులలో 100 శాతం మార్కులు సాధించాలని, వార్షిక ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణతతో మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. జిల్లాలోని షెడ్యూల్డ్ కులముల సంక్షేమ వసతి గృహాలలో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని, 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ డైట్, స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ధర్మానంద్ గౌడ్, ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## నీతి ఆయోగ్ లో పేర్కొన్న లక్ష్యాలను

# చేరుకోవాలి జిల్లా కలెక్టర్

**తిర్యాణి ,సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి నీతి అయోగ్ కార్యక్రమంలో పేర్కొన్న ఆరు క్లస్టర్ లోని లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు మంగళవారం రోజున నీతి




అయోగ్ కార్యక్రమంపై ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి పాల్గొన్నారు. ఆరు అంశాలకు సంబంధించి అధికారులతో ఆమె మాట్లాడారు. త్వరితగతిన లక్ష్యాలను చేరుకోవాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నీతి అయోగ్ కార్యక్రమం తిర్యాణి మండలంలో గొప్పగా సాగుతుందని తెలిపారు. సంపూర్ణత అభ్యన్ 2. 0 లక్ష్యాలను చేరుకునే విధంగా ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నామని పేర్కొన్నారు. అధికారులు కూడా చాలా చక్కగా పనిచేస్తున్నట్లు వివరించారు. రానున్న రెండు నెలల కాలంలో లక్ష్యాలను చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలో టూరిజం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి రమాదేవి ఎంపీడీవో మల్లేష్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గొంతులో ఇరుక్కున్న మటన్ బోన్

## - చాకచక్యంగా తొలగించిన వైద్యుడు నవీన్ ఆడేపు

**మంచిర్యాల టౌన్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా లోని చెన్నూరు మండలం సుబ్బారావు పల్లి గ్రామానికి చెందిన టి. శ్రీనివాస్ (48) సంవత్సరాలు సోమవారం రాత్రి భోజనం చేస్తుండగా గొంతులో అనుకోకుండా మటన్ బోను ఇరుక్కోవడం జరిగింది. అతడు మంచినీరు తీసుకోవడానికి చాలా ఇబ్బందికి గురి కావడంతో వారి కుటుంబ సభ్యులు మంచిర్యాల లోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పటల్



వైద్యులు డాక్టర్ నవీన్ ఆడేపు ను సంప్రదించడం జరిగింది. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ నవీన్ ఎండోస్కోపీ ద్వారా అదునాతనమైన పరికరాలతో గొంతులో ఇరుక్కున్న మటన్ బోన్ ను చాకచక్యంగా తొలగించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు డాక్టర్ నవీన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ నవీన్ మాట్లాడుతూ... ఇలాంటి సందర్భాలలో సరియైన సమయంలో కుటుంబ సభ్యులు హాస్పటల్ కు తీసుకురావడం వల్లే శ్రీనివాస్ ను ప్రాణాపాయము నుండి కాపాడుటకు వీలు కలిగింది. ఇలాంటి చికిత్సలు మహానగరాలైన హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ వంటి నగరాలలో చికిత్సను చేస్తారు. మన మంచిర్యాలలోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పటల్లో అలాంటి అధునాతన పరికరాలు ఉండడంవల్ల శ్రీనివాస్ కు చికిత్స చేసి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడగలిగినాము అని అన్నారు.

# రైతులను మోసం చేసిన కంప్యూటర్ ఆపరేటర్ అరెస్ట్ .. రిమాండ్‌కు తరలింపు

**పెంచికల్ పేట్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

దొంగ పట్టాలు, పాస్‌పుస్తకాలు తయారు చేసి రైతులను చీటింగ్ చేసిన వ్యక్తిని పెంచికల్ పేట్ పోలీసులు అరెస్ట్ చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పెంచికల్ పేట్ మండల తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న పెద్దింటి రాకేష్, మండలంలోని 38 మంది రైతుల నుంచి సుమారు 20 లక్షల రూపాయలు తీసుకొని,పట్టాలు, పాస్‌పుస్తకాలు తయారు చేసి ఇస్తాను అని హామీ ఇచ్చి డబ్బులు వసూలు చేశాడు.ధరణి పోర్టల్‌లో రికార్డులను డౌన్‌లోడ్



చేసి, మొబైల్‌లోని పిడిఎఫ్ ఎడిటర్‌తో మార్చి, తహసీల్దార్ సంతకం, ముద్రలు కాపీ చేసి నకిలీ పత్రాలు సిద్ధం చేశాడు. ఒక రైతు ఆన్‌లైన్‌లో చెక్ చేసి అనుమానం వ్యక్తం చేసిన తర్వాత, తహసీల్దార్ వద్ద విషయం తెలిసిందనీ,సమాచారం పొందిన తహసీల్దార్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసుకొని రాకేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ ను సన్మానించిన యువ నాయకులు.

**నేరడిగొండ జనవరి 27 సూర్య మేజర్ న్యూస్.**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా జిల్లా జడ్జి, పాలన అధికారి రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా మండల ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ కు ఉత్తమ ఎస్ఐ పురస్కారం పొందినందుకు బోథ్ నియోజకవర్గ




యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి యువ నాయకులు ఎండి సద్దాం క్రాంతి కుమార్, ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. శాంతి భద్రత పరిరక్షణలో విశిష్ట సేవలు అందించినందుకు, అలాగే ప్రజల భద్రతకు ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని వారు తెలిపారు.

# సర్పంచులను సన్మానించిన అధికారులు

**దస్తురాబాద్, జనవరి 27,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భాంగా సర్పంచులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ నాగవర్ధన్, ఎంపీడీవో అరుణ, ఎంపీవో రమేశ్ రెడ్డి, సుపర్ డెంట్ గోపాల్ కిషన్, ఏపీవో రవి ప్రసాద్, జూనియర్అసిస్టెంట్ బాలకృష్ణ, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన వంకామది క్రికెట్ పోటీ

**జైనూర్,జనవరి27, సూర్య మేజర్ న్యూస్**

గత 15 రోజుల నుండి లింగాపూర్ మండలంలోని వంకామది గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలో మంగళవారం మొదటి బహుమతిగా సిర్పూర్ మండలంలోని పిట్టగూడా 11 స్టార్ మొదటి బహుమతి గా గెలిచి నగదు రూపంలో 15 వేల రూపాయలు అందించి ప్రోత్సహించారు. రెండవ బహుమతిగా వంకామది 11 స్టార్ కు పదివేల రూపాయలు నగదు రూపంలో అందించి యువ క్రికెటర్లకు ప్రోత్సహించారు. అదేవిధంగా మొత్తం టోర్నమెంట్లో మంచి క్రికెట్ ఆడిన క్రికెటర్ గా మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బహుమతి కోసం జైనూర్ మండలానికి చెందిన లిటిల్ స్టార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యజమాన్యం నుండి ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్ మండల మాజీ జడ్పిటిసి ఆడే రక్క బాయి లక్ష్మనాయక్, మాజీ ఎంపీపీ ప్రేమ్ సింగ్, లిటిల్ స్టార్ స్కూల్ ప్రిన్సిపల్ షేక్ ఇమ్రాన్, గ్రామ పెద్దలు ఆడే సంజీవ్, గ్రామ నాయక్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు



# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన- డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జైనూర్ సూర్య మేజర్ :**

జైనూర్ మండలం పాట్నపూర్ గ్రామానికి చెందిన పెందూర్ గంగుబాయి, సిర్పూర్-యు మండల కేంద్రానికి చెందిన దుర్వ మోతిరామ్ పటేల్ అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మంగళవారం వారి స్వగృహాలకు వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ తో కలిసి ఆదివాసీ సంప్రదాయ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సుగుణక్క వెంట జైనూర్ మండల అధ్యక్షులు షైక్ అబ్దుల్ ముకీద్, మార్లవాయి సర్పంచ్ కనక ప్రతిభ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుద్దాల శ్రీనివాస్, పెందోర్ ప్రకాష్, సిర్పూర్ మాజీ సర్పంచ్ వీణబాయి,ఉప సర్పంచ్ రాము,ఆరిఫ్, దేవిదాస్,మహేష్, దౌలాత్ తదితరులు ఉన్నారు.



# జాతీయ వెబినార్‌లో ఆదిలాబాద్ జిల్లా జల సంరక్షణ ఉత్తమ కార్యక్రమాల ప్రదర్శన

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

జల్ సంచయ్ జన భాగీదారి కార్యక్రమం కింద మంగళవారం కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నిర్వహించిన 53వ వాటర్ సిరీస్ వెబినార్ (డి ఎం డైలాగ్) లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని జిల్లా స్థాయిలో అమలు చేస్తున్న జల సంరక్షణ ఉత్తమ విధానాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జన భాగీదారి ఆధారిత నీటి నిర్వహణపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, బోర్వెల్ రీచార్జ్ షాఫ్ట్‌లు, కృత్రిమ రీచార్జ్ నిర్మాణాలు, వర్షపు నీటి సంగ్రహణ, సంప్రదాయ జల వనరుల పునరుద్ధరణ, జల్ జీవన్ మిషన్,



పీఎంఖెఎస్‌వై వంటి పథకాల సమన్వయంతో భూగర్భ జల మట్టం పెంపుదలపై చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. గ్రామ సభల ద్వారా ప్రజల భాగస్వామ్యం, శాఖల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయి అమలు వల్ల ఆదిలాబాద్ జిల్లాలో నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో తాగునీటి అందుబాటు మెరుగుపడిందని అన్నారు. జాతీయ వేదిక ద్వారా ఆదిలాబాద్ జిల్లా ప్రజాకేంద్రీకృత జల సంరక్షణ నమూనాను ఇతర జిల్లాలకు పరిచయం చేసిందనీ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, నీతి అయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్ పాల్గొన్నారు.

# నియమాలు పాటిస్తేనే

## ప్రాణాలు కాపాడుకోగలం..ఎస్సై పూజ

**సిరికొండ, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్**

రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే ప్రజలు స్వయంగా జాగ్రత్తలు పాటించాల్సిందేనని ఎస్సై పూజ అన్నారు. సిరికొండ గ్రామంలో నిర్వహించిన రోడ్డు భద్రతా అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. హెల్మెట్, సీట్‌బెల్ట్



వంటి ప్రాణ రక్షణ పరికరాలను నిర్లక్ష్యం చేయకూడదని, చిన్న అప్రమత్తత ప్రాణాన్ని తీసుకునే ప్రమాదముందని హెచ్చరించారు. ప్రయాణికులు వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్స్, నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనానికి సంబంధించి ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచాలని స్పష్టం చేశారు. పోలీసులు జరిమానాలు విధించేందుకే కాదు, ప్రజల క్షేమం కోసం పనిచేస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై బల్లిరాం, సర్పంచ్ బొడ్డు దత్తాత్రి, శివాలయ కమిటీ అధ్యక్షుడు శివశంకర్, గంగాధర్, సోమనాథ్, మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంకి పకడ్బందీ ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

రంజాన్ మాసాన్ని ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ ఏర్పాట్లపై



వివిధ శాఖల అధికారులు, మత పెద్దలతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, అందువల్ల అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సహర్, ఇఫ్తార్ సమయాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మసీదుల వద్ద వీధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. మసీదులు, ఈద్గాల పరిసరాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని, తాగునీటి కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. పండుగ సమయంలో పండ్లు, నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణలో ఉండేలా సంబంధిత శాఖలు తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. అధికారులు, మత పెద్దలు సమన్వయంతో రంజాన్ వేడుకలు ఘనంగా, ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, రంజాన్ మాసంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల భాగంగా దేవాలయాలు, మసీదులు, చర్చిలలో అరైవ్ అలైవ్ అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, యువత రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. రాత్రి 11:30 గంటల తర్వాత అనవసరంగా రోడ్లపై తిరగవద్దని, నాయకులు, పెద్దలు యువతకు సూచించాలని కోరారు. అనంతరం పలువురు మత పెద్దలు తమ సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కలీమ్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మసీదుల కమిటీ సభ్యులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పులి దాడిలో ఆవు మృతి

## .... బాధితుడికి నష్టపరిహారం

**సిరికొండ, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని లచ్చింపూర్‌బి గ్రామ పంచాయతీ పరిధిలోని సాత్మోరి శివారులో పెద్ద పులి దాడిలో ఆవు మృతి చెందిన ఘటనకు సంబంధించి అటవీశాఖ అధికారులు బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందజేశారు. లచ్చింపూర్‌బి గ్రామానికి చెందిన మెస్రం బొజ్జు పొలంలో ఉన్న ఆవుపై నవంబర్ 12న పెద్ద పులి దాడిచేసి చంపిన విషయం అటవీశాఖకు తెలియడంతో అధికారులు విచారణ నిర్వహించారు. తదనంతరం మంగళవారం అటవీశాఖ తరఫున బొజ్జుకు రూ.15,వేల నష్టపరిహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చంద్రారెడ్డి, సత్తయ్య, బీట్ ఆఫీసర్లు భీంజి నాయక్, సంతోష్, బేస్ క్యాంప్ సిబ్బంది జుగాందిరావ్, మారుతి, జంగు నిరంజన్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## రేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు ట్రాక్ సూట్స్ పంపిణీ

**జన్నారం, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కలమడుగు ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు రేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1,42,000 విలువ చేసే ట్రాక్ సూట్స్ మంగళవారం విద్యార్థులకు అందజేశారు. ఆరు నుండి పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం విద్యార్థులకు ఇదే పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రేణికుంట్ల కవిత ఆమె సోదరులు అయినా




రేణికుంట్ల నవీన్ కుమార్, తల్లి రేణికుంట్ల శారద ఆశయ సాధనలో భాగంగా ట్రాక్ సూట్స్ ను కొనుగోలు చేసి సోదరి కవిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కట్ట రాజమౌళి మాట్లాడుతూ ఇదే పాఠశాలలో పనిచేస్తున్న సోదరి కవిత సైతం పాఠశాలకు కంప్యూటర్స్, ప్రింటర్స్ కొనుగోలు కోసం పదివేల రూపాయలతో పాటు స్పోర్ట్స్ డ్రెస్సెస్, సౌండ్ సిస్టం కోసం మరో 10 వేలు విరాళంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. రేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ సహాయం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీఈవో యాదయ్య, ఎంఈవో విజయ్ కుమార్, హెచ్ఎం కట్ట రాజమౌళి, సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్, ఉప సర్పంచ్ పాత లింగయ్య, ఉపాధ్యాయులు రేణి ఫౌండేషన్ సంస్థను అభినందించారు.

# సైబర్ క్రైమ్ లో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది.

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

పట్టణానికి చెందిన మహబూబ్ ఖాన్ సియాసత్ అనే ఉర్దూ పత్రిక నందు రిపోర్టర్గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈయన గత 2024 సంవత్సరం మార్చి నెలలో తన మొబైల్ ఫోన్ను పోగొట్టుకున్నాడు, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ఆధారంగా సైబర్ క్రైమ్ నిందితులు తన అకౌంట్ నుండి విడతలవారీగా గత నవంబర్ 2025 వరకు తన అకౌంట్లో ఉన్న 2.45 లక్షలను తస్కరించారు. తన సొంత అవసరాల నిమిత్తం బ్యాంకుకు వెళ్లగా అసలు నిజం వెలుగులోకి వచ్చింది, తనకు తెలియకుండానే తన అకౌంట్ నుండి డబ్బులు పోవడంతో, బ్యాంకు అధికారులు తెలిపిన నిజాల ప్రకారం సైబర్ క్రైమ్ జరిగిందని వెంటనే 1930కి ఫిర్యాదు చేయడంతో చివరగా మోసపోయిన డబ్బుల నుండి 20వేల రూపాయలు నిందితుడి అకౌంట్లో ఫ్రీజ్ చేయడం జరిగింది. ఈ డబ్బులను జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జడ్జి గారి సహాయంతో 20వేల రూపాయలను తిరిగి చెక్కు ద్వారా వచ్చే విధంగా ఇతరులను జారీ చేశారు. వచ్చిన చెక్కును జిల్లా ఎస్పీ బాధితునికి అందజేయడంతో, బాధితుడు సంతోషం వ్యక్తం చేశాడు. సైబర్ క్రైమ్ బాధితులు 1930 కి గోల్డెన్ హవర్లో ఫిర్యాదు చేసిన యెడల మోసపోయిన డబ్బు ఎక్కువ శాతం తిరిగి వచ్చే విధంగా చేయవచ్చని తెలిపారు. ఆర్థిక నేరాలలో ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, సైబర్ అరెస్ట్,డిజిటల్ అరెస్ట్,నకిలీ వెబ్ అప్లికేషన్లు, ఏఐ ఆధారిత మోసాలు ప్రస్తుతం చలామణిలో ఉన్నాయి వాటి వల్ల అప్రమత్తతో ఉండాలని ప్రజలకు జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఆర్ఎస్ఐ గోపికృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి

## - బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.

**బెల్లంపల్లి, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన జరిగిన బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల సన్నాహక మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన బెల్లంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ లు నగేష్ ముదిరాజ్, గోగుల రవీందర్ రెడ్డి. ఈ సందర్భంగా సభాధ్యక్షులు, ముఖ్యఅతిథిలు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతీ



బిఆర్ఎస్ కార్యకర్త సైనికునిలా పనిచేసి, బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బెల్లంపల్లి మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి గ్యారెంటీ కార్డు ద్వారా ఇచ్చిన అమలుకాని హామీలను కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బాకీ పడిన బాకీ కార్డును ప్రతీ ఒక్కరికీ వివరించి బెల్లంపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని, తద్వారా చైర్మన్ పీఠాన్ని కూడా కైవసం చేసుకుని భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కెసిఆర్ కు బహుమతిగా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, బెల్లంపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణ పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ ఎరుకల సుందర్ రావు, బిఆర్ఎస్వై పట్టణ అధ్యక్షుడు సబ్బని అరుణ్, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లు, వార్డు సభ్యులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఏఎంసి, పిఏసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ మండలాల, గ్రామాల, పట్టణ కమిటీల అధ్యక్షులు, సభ్యులు, అనుబంధ కమిటీల అధ్యక్షులు, సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల తహశీల్దార్ కి ఉత్తమ అవార్డు.

**మామడ,జనవరి 27 సూర్య మేజర్మ మేజర్**

మామడ మామడ తాసిల్దార్ కు ఉత్తమ అవార్డువచ్చిన సందర్భంగా సన్మానించిన డీలర్ అధ్యక్షులు. మౌలానా. కార్యదర్శి రామా గౌడ్ , కోశాధికారి చిన్నయ్య శుభాకాంక్షలు, తెలిపి సన్మానించారు.



సూర్య
www.suryaa.com

బుధవారం 28 జనవరి 2026





# అటవీ నడుమ అజరామర శివసన్నిధి

## - ముసలమ్మ గుట్ట శివాలయం



**చింతలమానేపల్లి, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్ నియోజకవర్గ చింతలమానేపల్లి మండలం పరిధిలోని కర్జవెల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వెలిసిన ముసలమ్మ గుట్ట శివాలయం అతి పురాతన ఆధ్యాత్మిక క్షేత్రంగా భక్తుల విశ్వాసాలకు నిలయంగా నిలుస్తోంది. ఘనమైన అడవులు, సహజ కొండల నడుమ కొండశిఖరంపై వెలసిన ఈ అతి పురాతన శివాలయం ప్రకృతిభక్తి సమ్మేళనానికి అద్దంలా కనిపిస్తోంది.

### - స్వయంభూగా వెలిసిన శివలింగంతరతరాల విశ్వాసం

గ్రామ పెద్దలు, స్థానికుల కథనాల ప్రకారం ఈ ఆలయంలోని శివలింగం స్వయంభూగా వెలిసిందని, దాని చుట్టూ కాలక్రమేణా పూజా విధానాలు ప్రారంభమై తరతరాలుగా శివారాధన కొనసాగుతోందని చెబుతున్నారు. అటవీ మౌనంలో శివుని సన్నిధి భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందనే నమ్మకం గాఢంగా ఉంది.

### -మహాశివరాత్రి జాతర పర్వదినాల్లో పోటెత్తే భక్తజనం

ప్రత్యేకంగా మహాశివరాత్రి జాతర సందర్భంగా ఈ ఆలయానికి పరిసర గ్రామాల నుంచే కాకుండా దూర ప్రాంతాలు, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు రెండు రోజులపాటు నిర్వహించే భజనలు, భాగవతం, నృత్యం (నాట్యం) వంటి కార్యక్రమాలను తిలకించడానికి పెద్ద సంఖ్యలో తరలివస్తారు. శ్రావణ మాసం, కార్తిక మాసాల్లో అనారోగ్యాలు, కుటుంబ సమస్యలు, వ్యవసాయ ఇబ్బందుల నుంచి విముక్తి పొందేందుకు శివునికి మొక్కులు చెల్లిస్తే ఫలితం దక్కుతుందనే విశ్వాసం భక్తుల్లో ఉంది.

### -ప్రకృతి ఒడిలో శివ దర్శనం అపురూప అనుభూతి

అటవీ ప్రాంతంలో వెలిసిన కారణంగా విద్యుత్, రహదారి, ఇతర మౌలిక వసతులు పరిమితంగానే ఉన్నప్పటికీ, భక్తులు కాలినడకన మహాశివరాత్రి జాతరకు కొండ పైకి ఎక్కి ఉపవాసాలతో శివ దర్శనం చేసుకోవడం ఈ శివాలయ ప్రత్యేకత. అడవుల మధ్య శివుడిని దర్శించడం ద్వారా మనస్సుకు ప్రశాంతత, ఆత్మకు స్థైర్యం లభిస్తుందని భక్తులు అంటున్నారు.

### -అభివృద్ధికి అవకాశాలు ప్రభుత్వం చొరవ చూపాలన్న భక్తుల ఆకాంక్ష

ఈ ఆలయాన్ని పురాతన క్షేత్రంగా అధికారికంగా గుర్తించి, రహదారి, తాగునీరు, విద్యుత్, భక్తుల సౌకర్యాలు కల్పిస్తే ఇది ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొంటున్నారు. అటవీ సంపదను కాపాడుతూ, సంప్రదాయాన్ని నిలుపుకుంటూ అభివృద్ధి జరగాలన్నదే వారి ఆకాంక్ష. కర్జవెల్లి గ్రామానికి ఆధ్యాత్మిక గర్వకారణం ప్రాచీన చరిత్ర, భక్తి పరంపర, ప్రకృతి సౌందర్యం సమ్మేళనమైన ముసలమ్మ గుట్ట శివాలయం కర్జవెల్లి గ్రామానికి మాత్రమే కాకుండా, చింతలమానేపల్లి మండల, సిర్పూర్ నియోజకవర్గానికి, అటు మహారాష్ట్ర కు ఆధ్యాత్మిక గర్వకారణంగా నిలుస్తోంది. కాలం మారినా, తరాలు మారినా, శివభక్తి మాత్రం అచంచలంగా కొనసాగుతోంది.

## పెంబిలో ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం

**పెంబి, జనవరి 27,సూర్య మేజర్ న్యూస్:** పెంబి గ్రామంలో వికసిత్ భారత్ జి రామ్ జీ పథకం పనులను మంగళవారం గ్రామ సర్పంచ్ మల్లెపెల్లి సత్యనారాయణ స్వామి ఉపసర్పంచ్ గోదూరి రజిత భూమేష్ తో కలిసి



ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్య నారాయణ స్వామి మాట్లాడుతూ మహాత్మ గాంధీ పేరును తొలగించడం సరి కాదని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నిబంధనలతో కూలీలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతోందని అన్నారు. మహాత్మ గాంధీ పేరునే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తులాల శంకర్, కృష్ణ మా చారి, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ గోపి,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత, జీతాల బాకీపై కంప్యూటర్ ఆపరేటర్ల ఆవేదన

**జైపూర్ జనవరి 27 సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు ఉద్యోగ భద్రత లేకుండా, జీతాలు



సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆకుదారి శ్రీనివాస్, సజ్జనపు శ్రీకాంత్, బండారి వెంకటేష్‌లు మంగళవారం ఎంపీడీవో గుండ్రం సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు.గత నాలుగు నెలలుగా జీతాలు రాక కుటుంబ పోషణ భారంగా మారిందని వారు పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, పనికి తగిన వేతనాలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష స్టడీ మెటిరియల్

**పెంచికల్ పేట్ జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్ పేట్ మండలంలోని ఎల్లూర్, ఎల్కపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మండల వ్యవసాయాధికారి జి. రామకృష్ణ విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్ష కొరకు స్టడీ మెటియల్ ను అందజేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గురుకుల ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోగా వారికి ప్రవేశ పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్ను అందజేసినట్లు మండల వ్యవసాయాధికారి తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు శ్రద్ధగా చదివి సీట సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు చప్పిడి రవీందర్, భక్తు రాంచేందర్,ఎఈఓ వంశీ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్

**పెంచికల్ పేట్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

మండలం ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రాంచందర్ మంగళవారం గ్రామంలోని



పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యా వసతులు, ఇతర అవసరాల గురించి నేరుగా అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత, వంట విధానాలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ విద్యార్థులతో పాఠశాల ఆవరణలో భోజనం చేసి, వారికి ధైర్యం, ఉత్సాహాన్ని కలిగించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఉపాధిహామీ పథకానికి వీబీ-జీ రాంజీ చట్టాన్ని రద్దుచేయాలి. మహాత్మా గాంధీ పేరునే కొనసాగించాలి-డాకూర్ తిరుపతి

**లోకేశ్వరం, సూర్య మేజర్ న్యూస్**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి విబిజి రాంజీ పేరు మార్చే చట్టాన్ని రద్దు చేయాలని యధావిధిగా మహాత్మా గాంధీజీ పేరుతోనే కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి అన్నారు. లోకేశ్వరం మండలం పుస్పూర్ గ్రామంలో మంగళవారం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కొత్త చట్టంలో వ్యవసాయ ఉపాధి కూలీల హక్కులను కాలరాసారని,పేద కుటుంబాల కుటుంబ పోషణకు పని కల్పించే ఉపాధి పథకానికి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే పథకంలో భాగమే చట్టాన్ని తీసుకురావడం ముఖ్య ఉద్దేశ్యమని ఆరోపించారు.పేరు మారిస్తే సహించేది లేదని యధావిధిగా మహత్మ గాంధీ పేరునే పెట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం తరపున డిమాండ్ చేశారు. రోజుకు 800 రూపాయల కూలి ఏడాదికి 200,రోజుల పని దినాలు కల్పించి, కొత్త చట్టం రద్దు చేసేంతవరకు వ్యవసాయకూలీలు పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూతన్ కుమార్,ఉపాధ్యక్షులు సంచుల నారాయణ,మామూల కృష్ణదాస్,తిమ్మాపురం ముత్తన్న, బి.ప్రసాద్, గ్రామస్తులు,మరియు తదితరులు పాల్గొన్నారు.

## తాగిన మైకంలో వాగులో పడి వ్యక్తి మృతి

**పెంబి, జనవరి 27,సూర్య మేజర్ న్యూస్:**

మద్యం మత్తులో ప్రమాదవశాత్తు నీటిలో పడి వ్యక్తి మరణించిన ఘటన పెంబి మండలంలో జరిగింది. పెంబి ఎస్సై ఎం. హనుమండ్లు తెలిపిన వివరాల ప్రకారం కడెం మండలం చిన్న బెల్లాల్ కి చెందిన గేడెం శ్రీకాంత్ కు పెంబి మండలంలోని రాముగూడకు చెందిన అమ్మాయి తో వివాహం అవగా తన కూతురుని, భార్యను చూడటానికి అని రాముగూడ వచ్చాడు. ఈ నెల 26 తేదీన సోమవారం కడెం వాగుకు చేపలు పట్టడానికి అని వెళ్లి అక్కడే అతిగా మద్యం సేవించాడు. తాగిన మైకంలో ప్రమాదవాశాత్తు వాగులో పడి చనిపోయినట్టు తెలిపారు. మృతుడి తండ్రి గేడెం శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం. హనుమండ్లు తెలిపారు.

## ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషన్ దినోత్సవం

**మందమర్రి, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

మానవ జాతిని ప్రభావితం చేసిన విద్యుత్ బల్బ్ ప్రపంచానికి చీకటి నుంచి వెలుగులోకి తీసుకువచ్చిన ప్రముఖ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచంలో మొట్టమొదటి కరెంటు బల్బు ఆవిష్కరించిన రోజునే ఎలక్ట్రిషియన్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అన్నారు. మంగళవారం ఎలక్ట్రిషన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎలక్ట్రీషియన్ సభ్యులతో కలిసి మార్కెట్ వ్యాపార సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ్ కుమార్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానంతో విద్యుత్ రంగంలో అనూహ్యమైన మార్పులతో మనిషి జీవన విధానం నేడు ఎల్ డి దీప కాంతులతో వెలిగిపోతున్నదని, అయితే దాదాపు 150 సంవత్సరాల క్రితం పరిస్థితిని విశ్లేషిస్తే, నాడు మనిషి సూర్యుని వెలుగు మీదనే ఆధారపడి తన జీవితాన్ని కొనసాగించేవారని, సహజ వనరులతో కొవ్వత్తులు, బుడ్డి దీపాలు ఉన్ననూ అవి కేవలం సంపన్నుల వరప్రసాదాలుగా ఉండేవని, నేటి ఆధునిక జీవన విధానంలో సామాన్యునికి కూడా విశేష భోగ వసతులు అందుబాటులో ఉన్నాయని, అందుకు కారణం తమ మెదడులోని ఆలోచనలకు పదునుపెట్టి సరికొత్త విధానాలను, సాంకేతిక వసతులను, పరికరాలను కనుగొన్న ఎందరో శాస్త్రవేత్తలు, ఆ కోవలోనే పయనిస్తూ తన పరిశోధనల ద్వారా విద్యుత్ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు అంకురార్పణ చేసి, నేడు మనం అనుభవిస్తున్న అన్ని రకాల ఆధునిక పరిజ్ఞానానికి మూలపురుషుడు అయిన థామస్ ఆల్వా ఎడిసన్ నేటి మన ఆదర్శమూర్తి అని అన్నారు. ఈ రోజున ఎలక్ట్రిషన్స్ అందరూ ఒక పండగ లాగా ఘనంగా జరుపుకుంటామని, ఎలక్ట్రిషన్స్ అందరూ ఐకమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్ కమిటీ అధ్యక్షుడు అజీజుర్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి పిల్లి మల్లేష్, , ఉపాధ్యక్షులు ఎండి రబ్బాని, కోశాధికారి మడ్డి వేణుగోపాల్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ పిట్టల కుమార్, కమిటీ సభ్యులు జి జగదీష్, జి శేఖర్, ప్రచార కార్యదర్శి, ఈ మల్లేష్, డి రాజేష్, ఎ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కడెం దొత్తి వాగులపై వంతెనలు నిర్మించండి ---వంతెన లేక ఎడ్ల బండి పై ఎరువుల తరలింపు

**పెంబి,జనవరి 27,సూర్య మేజర్ న్యూస్:** కొత్త కొత్త సాంకేతికత తో దేశం అభివృద్ధి చెందుతున్న తరుణంలో పెంబి మండలంలోని మారుమూల గ్రామాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా సాగుతుంది. ఎన్నికల్లో పాలకులు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోని దుస్థితిలో ఉన్నాయి.




మండలంలోని మారుమూల గ్రామాలు అయిన గుమ్మేనా,ఎంగ్లాపూర్, రాం నగర్, చాకిరేవు, యాపల్గూడ, వస్పెల్లి, దొందారి వంటి గ్రామాలకు కడెం వాగుపై వంతెన లేక దశబ్దాల కాలంగా అవస్థలుపడుతున్నారు. వర్షా కాలం వస్తే బాహ్య ప్రపంచం తో సంబంధం తెగుపోయే పరిస్థితి దాపురిస్తుంది.రైతులు పండించిన పంటను అమ్మడానికి, పంటకు ఎరువులు తరలించడానికి అనేక అవస్థలు ఎదురుకొంటున్నారు. పాలకులు, అధికారులు స్పందించి వెంటనే కడెం, దొత్తి వాగులపై వంతెన నిర్మించాలని కోరుతున్నారు.

## గిరిజన గ్రామాల్లో మోటార్ సైకిల్ పై సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

**నేరడిగొండ, సూర్య మేజర్ న్యూస్.** మండలంలోని మారుమూల గ్రామాలైన దాంశ్యా తండా, సుర్జాపూర్, రంగన్ వాడి గ్రామాలలో మంగళవారం బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మోటార్ సైకిల్ పై సుడిగాలి పర్యటన చేశారు. ఎమ్మెల్యే రావడంతో గిరిజన గ్రామాల ప్రజలు స్వాగతం పలికారు. మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గిరిజన గ్రామాలలో పర్యటించడంతో గ్రామస్తులు సంతోషంగా ఉందని అన్నారు. అంగన్వాడి గ్రామంలో నూతనంగా నిర్మించిన బోరును ఎమ్మెల్యే అనిల్ జాదవ్. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో ఎన్నో ఏళ్ల నుంచి కనీస రోడ్డు సౌకర్యాలు లేవని అన్నారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అడిగి తెలుసుకున్నారు. గ్రామాలకు రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలోని బాధ విన్నానని నేను మీకు ఉన్నానని భరోసా కల్పించారు. ఈ పర్యటనలో మండల నాయకులు,కార్యకర్తలు ఆయా గ్రామాల సర్పంచులు ప్రజలు పాల్గొన్నారు.

# సంపూర్ణత అభియాన్2.0లో భాగంగా తిర్యాని బ్లాక్‌లో కార్యాచరణ రూపొందించాలి

## - జిల్లా కలెక్టర్ కె. హరిత



**తిర్యాణి,జనవరి 27,సూర్య మేజర్ న్యూస్**

సంపూర్ణత అభియాన్2.0లో భాగంగా ఆకాంక్షిత తిర్యాని బ్లాక్‌లో, జిల్లా బ్లాక్ లోని అంశాల పై అధికారులు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ కే హరిత అన్నారు తిర్యాని మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో సంపూర్ణత అభియాన్ 2.0లో భాగంగా అకాక్షింత తిర్యాని బ్లాక్ జిల్లా బ్లాక్ కార్యక్రమం తెలంగాణ జీవనోపాదుల కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా అధికారులు మండల అధికారులతో సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ కె హరిత అదనప కలెక్టర్ దీపక్ తివారి తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నీతి ఆయోగ్ భాగంగా సంపూర్ణత అభియాన్2.0 కార్యక్రమంలో తిర్యాని బ్లాక్‌లో విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్నెట్ సదుపాయం గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అంశాలపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, తాగునీటి , మరుగు దొడ్ల ,ప్రహరి నిర్మాణాలు , విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు బాలికల కోసం ప్రత్యేక మరుగు దొడ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలన్నారు గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు సక్రమంగా పోషకాహారం అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ సమ్మిలిత జీవనోపాదుల కార్యక్రమం క్రింద ఆధార్ కార్డు, పెన్షన్, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, బ్యాంక్ ఖాతా, పక్కా గృహాలు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి మౌలిక వసతులు కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, పశు సంవర్ధక శాఖ అధికారి సురేష్ విద్య , వైద్య, వ్యవసాయ, మహిళా శిశు సంక్షేమ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, ఎంపీడీవో మల్లేష్, తహసీల్దార్ శ్రీనివాస్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హరిత

**ఆసిఫాబాద్ ప్రతినిధి,జనవరి 27, సూర్య మేజర్ న్యూస్ :**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సమర్థవంతంగ నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.



హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్ లతో కలిసి 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల స్వీకరణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం వ్యవహరించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు చేపట్టాలని, నామినేషన్ల పత్రాల పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల జాబితా, గుర్తుల కేటాయింపులలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని, వెలుతురు సరిపడా ఉండేలా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, శిక్షకులు ఊసన్న, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హత్యయత్నం కేసులో నిందితునికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రెండు వేలు జరిమానా

**మందమర్రి, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 జులై 22 న జరిగిన హత్యాయత్నం కేసులో నేరం రుజువుకావడంతో మంచిర్యాల సీనియర్ సివిల్ కోర్టు నిందితుడికి కోర్టు 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించింది. మందమర్రి పట్టణంలోని బస్టాండ్ పెట్రోల్ బంక్ సమీపంలో నివాసం ఉండే కోహినూరు దక్షిణామూర్తి డబ్బుల లావాదేవీల విషయంలో జరిగిన గొడవలో దసుకుంట్ల కుమారస్వామి వరిగేష్ ను చంపాలనే ఉద్దేశంతో కత్తితో దాడి చేయగా బాధితులకు తీవ్ర గాయాలయ్యాయి. మందమర్రి పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్సై పి సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో విచారణ జరిపిన అనంతరం నేరం రుజువైనందున మంచిర్యాల సీనియర్ సివిల్ జడ్జి ఏ నిర్మల మంగళవారం శిక్ష విధించారు. ఈ కేసులో నేరం రుజువు కావడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంది రవీందర్ కీలక పాత్ర పోషించగా, మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ ఏ రవికుమార్ ల పర్యవేక్షణలో మందమర్రి సీఐ పి రమేష్, ఎస్ఐ జి నరేష్, కోర్ట్ కానిస్టేబుల్ ఇ సురేందర్ (పీసీ -1445), లైజన్ ఆఫీసర్లు సి హెచ్ వెంకటేశ్వర్లు (హెచ్ సి - 2053) తదితరులు సమర్థవంతంగా సహకరించారు. ఈ సందర్భంగా రామగుండం డీఐజీ అంబర్ కిషోర్ ఝా ప్రాసిక్యూషన్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలి..జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్,జనవరి 27, సూర్య మేజర్ న్యూస్ :**

10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా



కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి తో కలిసి 10వ తరగతి వార్షిక పరీక్షలు, సంపూర్ణత అభియాన్ 2.0 క్రింద పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన, విద్యార్థినులకు ప్రత్యేక మూత్రశాలల నిర్మాణం ప్రతిపాదనలపై మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు. ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని, సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన స్థానాన్ని సాధించే విధంగా కృషి చేయాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో సమావేశం నిర్వహించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. సంపూర్ణత అభియాన్ 2.0 పథకంలో భాగంగా పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలలో త్రాగునీరు, మూత్రశాలలు, వంటశాలలు, విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, అవసరమైన చోట మరమ్మత్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థినుల కొరకు ప్రత్యేక మూత్రశాలలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రణాళిక సమన్వయకర్త శ్రీనివాస్, మండల విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘనసన్మానం

**లోకేశ్వరం సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ అసిస్టెంటుగా పని చేస్తున్న శ్రీధర్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ గా అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను కళాశాల సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.వృత్తినే పరమావధిగా భావించే శ్రీధర్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.



# మున్సిపల్ ఎన్నికల్లో, ప్రజల చూపు బీజేపీ వైపు వుంది

## -- రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**నస్పూర్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

గత ఎన్నికలలో, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలందరికీ చూపు బిజెపి వైపే ఉందని, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మంచిర్యాల మున్సిపల్



కార్పొరేషన్ లో, శ్రీరాంపూర్ 3 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి బరపటి సుమలత మారుతి నీ గెలిపించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించినారు. అనంతరం 26వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి రమణ వేణి శ్రీనివాస్ నీ గెలిపించాలని వార్డు ప్రజలని కోరారు. ఈ సందర్భంగా రఘునాథ్ వేరేబెల్లి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయింది అని, గత పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది అని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. మంచిర్యాలలో బీజేపీ మేయర్ అభ్యర్థి గెలిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో, మంచిర్యాల నగరాన్ని ఒక్క స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, సత్రం రమేష్, మధు, బుసారపు తిరుపతి, మహేందర్, సిరికొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కంక వనం పూజ కార్యక్రమాలతో

# మొదలైన సమ్మక సారలమ్మ జాతర

**మందమర్రి, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

సమ్మక సారలమ్మ జాతరలో అతి ముఖ్యమైన ఘట్టాల్లో కంకవనం (వెదురు) తేవడం. సమ్మక్క సారలమ్మలు గద్దెలపైకి చేరుకోకముందే అక్కడికి కంకణం చేరుకుంటుంది. సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా ఆర్కే01ఏ గని సమీపాన ఈ నెల 28 నుండి 31 తారీఖు వరకు జరిగే అతిపెద్ద గిరిజన ఉత్సవంలో భాగంగా మంగళవారం నిర్వహించిన కంక వనం పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ హాజరై అమ్మలతో పాటు కొలువై ఉండే కంకవనాలకు పూజలు నిర్వహించి ప్రతిష్టించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతరలో ప్రధాన ఆరాధ్యదైవం సమ్మక్క రాకను పురస్కరించుకుని ఈరోజు సమ్మక్క పూజారులు ఆదివాసీల ఆచారాల ప్రకారం పుణ్యక్షేత్రానికి కంక వనం (వెదురు కర్రలు) తీసుకొచ్చి పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. జాతర సమయంలో దేవతలను గద్దెలకు చేర్చడంలో, కంకవనాలు, కుంకుమ భరణితో కూడిన పూజలకు ప్రాధాన్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం జి ఎల్ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏఐటీయూసీ రామకృష్ణపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, డీజీఎం పర్సనల్ అశోక్, ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్య, డీజీఎం ఐఈడి కిరణ్ కుమార్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఏరియా ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల సాధనకు చిత్తశుద్ధితో పనిచేస్తాం

**నిర్మల్,జనవరి 27,సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా నూతన కార్యవర్గాన్ని అ రాష్ట్ర శాఖ సూచనల మేరకు ప్రకటించడం జరిగింది. తపస్ రాష్ట్ర బాధ్యులు జీలకరి రాజేశ్వర్,ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ నూకల విజయ్ కుమార్,సంఘ పెద్దలు చంద్రశేఖర్ రెడ్డి పరిశీలకులుగా వ్యవహరించారు.గోనెల శశిరాజ్,వేముల సుదర్శన్ నీ నూతన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమించారు.జిల్లా ఆర్థిక కార్యదర్శిగా ఆర్ రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా నరేంద్ర కుమార్,వి.ప్రభాకర్,ధీరజ్ కులకర్ణి, కార్యదర్శులుగా చంద్రప్రకాష్,రాజశేఖర్,శ్రీనివాస్,క్రీడా కార్యదర్శిగా వాసుదేవ రెడ్డి,సాంకేతిక కార్యదర్శిగా అజయ్,సేవా కార్యదర్శిగా సాయన్న,సాంస్కృతి కార్యదర్శిగా రవీందర్ రెడ్డి,కార్యాలయ కార్యదర్శిగా దత్తురాం పటేల్,మహిళా కార్యదర్శిగా కృష్ణవేణి,సలహా సభ్యులుగా ముత్యం,రామ్ నరేష్,అశోక్,భోజరాం,అరుణ్ కుమార్,విఠల్ రెడ్డి లను ఎంపిక చేశారు.నూతనంగా ఎంపికైన సభ్యులు జాతీయ వాదం కోసం ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం చిత్తశుద్ధితో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

